కుత్బుల్లాపూర్ ప్రజలకు రుణపడి ఉంటా..

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ● నిజాంపేట్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశానికి హాజరు

జీడిమెట్ల గ్లోరీ టూ జీసస్ మినిస్ట్రీస్‌లో నిర్వహించిన సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నిజాంపేట్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్, పాల్గొన్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, సభ్యులు

కుత్బుల్లాపూర్, డిసెంబర్17 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా ప్రజలంతా తనకు ఓటు వేసి గెలిపించారని, వారందరికీ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఆదివారం జీడిమెట్ల(132) డివిజన్ గ్లోరీ టూ జీసస్ మినిస్ట్రీస్‌లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో చర్చ్ పాస్టర్ ఆంటోనీ, సంఘ పెద్దలు శ్యాంసుందర్, మడుపు ప్రశాంతి, పసల జోసెప్, డేవిడ్, యోనా, కుమార్, జోసెప్, చందు తదితరులు పాల్గొన్నారు.

* గాజులరామారం డివిజన్ రావినారాయణరెడ్డి నగర్ ఈస్ట్‌లో శ్రావణ్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్పస్వామి మహా పడిపూజలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో సోమేశ్ గురుస్వామి, మురళీకృష్ణ, నారాయణ, కోటి, సూర్య, లోకేశ్, తిరుపతి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

*అమీన్‌పూర్‌లోని సూర్యగ్లోబల్ స్కూల్ క్యాంపస్‌లో నిర్వహించిన సూర్య డెస్పార్టియా స్పోర్ట్ మీట్‌కు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరై క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో నిజాంపేట్ మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి, ఆర్‌జీ రావు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఫౌండర్ బి.దామోదర్‌రావు, పాఠశాల ప్రిన్సిపాల్, ట్రస్టీ ఏవీ లక్ష్మీధరిత్రి, తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్‌ను అభివృద్ధి చేసుకుందాం : ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్ : కులమత, ప్రాంతాలకు అతీతంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తనను మూడోసారి గెలిపించిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

సమావేశంలో నిజాంపేట్ కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

అల్లాపూర్, డిసెంబర్ 17: పర్వత్‌నగర్ ఏసు ప్రార్థనమందిరంలో సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ సబీహాబేగం హాజరయి క్రస్మస్ కేకును కట్‌చేసి అందరికి పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం మతసామరస్యాన్ని చాటుతాయని పేర్కొన్నారు.

యాదిరెడ్డికి ఘననివాళి

యాదిరెడ్డి మృతి స్నేహమిత్ర మండలికి తీరని లోటని బాలానగర్ కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పాత విమాన శ్రయం రోడ్డులోని తెలంగాణ గార్డెన్స్‌లో నిర్వహించిన సోమనగుర్తి యాదిరెడ్డి సంతాప సభకు ఆయన హాజరై మాట్లాడారు. యాదిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్నేహమిత్ర మిత్రమండలి సభ్యులు, బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

– బాలానగర్, డిసెంబర్ 17

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE,: MEDCHAL - MALKAJGIRI DISTRICT:AT KUKATPALLY.
O.S.NO. 113 OF 2023

Between:
Sri. Rupakula Raghavendra Phani Kumar ... Plaintiff
AND
The Tahasildhar (MRO), Kukatpally Mandal, Medchal Malkajgiri District and another ... Defendants

NOTICE

To
All concerned
Please take notice that the above suit is filed by the plaintiffs seeking suit for declaration of legal heirs for their ancestral Deceased Smt. Rupakula Swarna Kumari, the deceased having property I.e., All that Plot No. 332, Admeasuring 257.83 Sq. Yards or 215.58 sq. Meters, House 16-3-192, in Sy.no. 145, Situated At. Hyder Nagar Village, Vasantha Nagar Colony, Kukatpally Mandal East while Balanagar Mandal, Medchal- Malkajgiri District East while Ranga Reddy District., bounded by: North: Plot No. 333., South: Plot No. 331., East: Plot No. 314., and West: 33' Wide Road.The above said case posted for appearance on 04.01.2024 at 10.30 a.m., before above said Hon'ble court. If any person [s] are having any objections may appear in person or through counsel on the above mentioned date and time before the Hon'ble court. If any objections not received by the Hon'ble court, the Hon'ble will decide the matter on merits.
Date : 17.12.2023
Place:KUKATPALLY
(By order of the Hon'ble Court)
Sri. SYAM KATRAGADDA, Advocate
Off: Flat no. 405, Sree Hema Durga Plaza, Miyapur, Serilinagampally Mandal, Ranga Reddy District, PIN CODE - 500 049.
MOB:9703742220, 8790079498.
Counsel for the plaintiff

బహదూర్‌పల్లిలో నేడు కృతజ్ఞత సభ

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 17: కుత్బుల్లాపూర్‌లో హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సోమవారం హదూర్‌పల్లి మేకల వెంకటేశం గార్డెన్స్‌లో కృతజ్ఞత సభను నిర్వహిస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ శ్రేణులు, ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

కాక్లీయర్ ఇంప్లాంటేషన్ శస్త్రచికిత్సపై అవగాహన

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న వైద్యశాల డైరెక్టర్ శ్రీరావు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 17: కాక్లీయర్ ఇంప్లాంటేషన్ శస్త్రచికిత్సతో వినికిడి లోపానికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని డాక్టర్ రావూస్ ఈఎన్‌టీ వైద్యశాల డైరెక్టర్ శ్రీరావు అన్నారు. ఆదివారం కేపీహెచ్‌బీ కాలనీలోని డాక్టర్ రావూస్ ఈఎన్‌టీ వైద్యశాలలో కాక్లీయర్ ఇంప్లాంటేషన్ శస్త్ర చికిత్సపై రెండ్రోజులపాటు నిర్వహించిన అవగాహన సదస్సు ఆదివారం ముగిసింది. ముగింపు సమావేశంలో డాక్టర్ శ్రీరావు మాట్లాడుతూ.. కొంతమంది చిన్నారులు పుట్టుకతోనే వినలేకపోవడం, మాట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు. పుట్టుకతోనే వినికిడి, మాట్లడలేని సమస్యలున్న పిల్లలకు రావూస్ ఈఎన్‌టీ వైద్యశాలలో ప్రత్యేక రాయితీలతో శస్త్ర చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవగాహన సమావేశంలో దేశవ్యాప్తంగా పలువురు డాక్టర్లు హాజరుకావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో పలువురు ఈఎన్‌టీ డాక్టర్లు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూహెచ్ అథ్లెటిక్స్ జట్ల ఎంపిక

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 17: జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ అథ్లెటిక్స్ బాలురు, బాలికల జట్లను ఎంపిక చేశారు. ఆదివారం జరిగిన సెలక్షన్ పోటీల్లో వర్సిటీతో పాటు పలు ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన 120 మంది క్రీడాకారులు పాల్గొనగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని ఎంపిక చేశారు. తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ చీఫ్ కోచ్ రతన్‌బోస్, వర్సిటీ స్పోర్ట్స్ చైర్మన్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ అశోక్ పాల్గొన్నారు.

మన సాంప్రదాయాలను కాపాడుకోవాలి

కొంపల్లి శివశివానీ ఇనిస్టిట్యూట్ పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న కే.శ్రీనివాస్‌రావు, డైరెక్టర్ డాక్టర్ ఎస్‌వీ రమణారావు

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 17 : సమాజంలో మార్పులకనుగుణంగా మన సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రముఖ చీఫ్ స్ట్రాటెజిస్ట్ కే.శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. కొంపల్లిలోని శివశివాని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విద్యాసంస్థలో జరిగిన పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శివశివాని విద్యాసంస్థ విద్యార్థులు మంచి పేరు, ప్రతిష్టలు తెచ్చుకోవడం అందరికీ గర్వకారణమన్నారు. అనంతరం విద్యార్థులు ఆటా–పాటలతో సంతోషంగా గడిపారు. వేడుకల్లో 11బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులను ఆహ్వానించి, పలు అంశాలపై ప్రస్తుత విద్యార్థులతో పంచుకున్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్‌వీ రమణారావు, అధ్యాపకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృష్ణారావుకు శుభాకాంక్షలు

కూకట్‌పల్లి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధించిన మాధవరం కృష్ణారావుకు కూకట్‌పల్లి వైఎస్సార్ అభిమాన సంఘం నేతలు ప్రశంసాపత్రాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అభిమాన సంఘం నేతలు బండి మధుసూదన్‌రెడ్డి, బి.శివారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, ఐస్‌క్రీమ్ వెంకట్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 17

ఘనంగా మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్‌రావు జన్మదిన వేడుకలు

మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్‌రావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 17 : కుత్బుల్లాపూర్ 132 డివిజన్ మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్‌రావు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణకు వినతులు

ప్రజలతో మాట్లాడుతున్న కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్, డిసెంబర్17 : దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణను పలువురు ఆదివారం శంభీపూర్‌లోని తన కార్యాలయంలో ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు. తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను విన్నవించగా కౌన్సిలర్ సానుకూలంగా స్పందించారు. అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

భక్తిశ్రద్ధలతో గ్యార్వీ వేడుకలు

గ్యార్వీ వేడుకల్లో పాల్గొన్న నాయకులు, నిర్వాహకులు

జగద్గిరిగుట్ట,డిసెంబర్17 : సామూహిక వేడుకలతో ప్రజల్లో అనుబంధాలు పెరిగి ఐక్యత నెలకొంటుందని పలువురు నేతలు పేర్కొన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ మఖ్దూంనగర్ దర్గాలో ఆదివారం గ్యార్వీ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బీఆర్ఎస్ నేత జైహింద్ ముఖ్యఅతిథిగా హాజరై నిర్వాహకులతో కలిసి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో హజరత్‌అలీ, హమీద్, సాధిక్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

దుండిగల్, డిసెంబర్ 17 : మల్లంపేట్ విద్యుత్ 11కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ బి.సాయికిరణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్లంపేట్, ఆకాశ్ లేఅవుట్, డ్రీమ్ వ్యాలీ కాలనీ, ఏపీఆర్ విల్లాస్, జీఎల్‌సీ భవన్స్, గ్రీన్‌పార్క్ కాలనీలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.